

లోకేష్ పాదయాత్రలో 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు : తూర్పు గోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గం తాటిపాక వద్ద లోకేష్ యువగళం పాద యాత్ర సోమవారం పున: ప్రారంభమైంది. ఈ పాదయాత్రలో టిడిపి కందుకూరు నియోజ కవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని లోకేశ్ వెంట నడిచారు.

యువగళం పాదయాత్రలో ఇంటూరి నాగేశ్వరరావు

రోడ్ల పనులు మాకొద్దంటూ పరార్..!

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు ముఖ్యమని చెబుతున్నా ఆచరణలో పనులు జరగడం లేదు. ఇప్పటి వరకు సంక్షేమం పేరుతో వివిధ రకాల వర్గాలకు పెద్ద ఎత్తున నిధులు అందజేశారు. రోడ్లు, డ్రెయినేజీ, కాలువలు ఇతర పనులకు పట్టించు కోలేదు. ఇందులో ప్రధానమైనవి రహదారులు. నాలుగేళ్ల నుంచి జిల్లాలోని అనేక రోడ్లు ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నాయి. ఒక్క జాతీయ రహదారి మినహా అర్అండ్‌బి, పిఆర్, మున్సిపల్ రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. ఇటీవల కురుస్తోన్న వర్షాలకు ఛిద్రంగా మారుతున్నాయి. ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. " జులై 17 నాటికి రాష్ట్రంలోని అన్ని రోడ్లు అద్దంలా..అందంగా మార్చాలి " అని చెప్పారు. రోడ్ల మరమ్మతుల కోసం ప్రభుత్వం టెండర్లు పిలుస్తున్నా పనులు చేయడానికి గుత్తేదార్లు ముందుకు రావడం లేదు.

- ◆రూ.100 కోట్లకు టెండర్లు పిలిచినా గుత్తేదార్లు విముఖత
- ◆సిఎం సార్..అద్దంలాంటి రోడ్లు ఏమయ్యాయి..
- ◆గుంతలతో ప్రజల యాతన

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి ప్రజలు రోడ్ల మీద ప్రయాణం చేయలేక నానా అవస్థలు పడుతున్నారు. ఏ ప్రాంతమైనా అభివృద్ధి అయిందని చెప్పడానికి అక్కడ మౌలిక వసతులు, రోడ్లు, డ్రెయినేజీ, మంచినీరు,. వంటివి ప్రధానమైనవి. 2019 అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అన్నారు. సంక్షేమం పథకాలు అడగకుండా, ఉన్నంతలో కొంత అటు, ఇటుగా ఇస్తున్నారు. నాలుగు సంవత్సరాల నుంచి జిల్లాలోని రోడ్లు మరమ్మతులకు నోచుకోలేదు. ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో కొన్ని ప్రాంతాల్లో గ్రావెల్, మరికొన్ని ప్రాంతాల్లో కంకర్ వేసి తూతూ మంత్రంగా అనిపించారు. నెల్లూరు నగరం నుంచి గొల్లకందుకూరు వరకు 27 కిలో మీటర్ల రోడ్ల అత్యంత దారుణంగా మారింది. వర్షాలు రావడంతో మరింత దెబ్బతిన్నాయి. అప్పటి నుంచి ఒక్క రూపాయి నిధులు కేటాయించలేదు . నెల్లూరు నుంచి జొన్నవాడ, నరసింహకొండ, ములుమూడి, మోపూరు, కందమూరు. పాత ఎల్లంటి, కొత్త ఎల్లంటి, సజ్జాపురం, గ్రామాలకు నిత్యం వందలాది మంది ప్రయాణం చేస్తుంటారు. ఇక్కడ రోడ్లు మరమ్మతులకు నోచుకోక పోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రోడ్లు ప్రాంతాల్లో సుమారు 30 వేల మంది ప్రజలు నివసిస్తున్నారు. ఇవి ప్రభుత్వ పనితనానికి నిదర్శనంగా కనిపిస్తున్నాయి. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పలుమార్లు ఈ రోడ్లకు నిధులు ఇవ్వాలని సిఎంను కలిసినా పని జరగలేదు. ఇదే కాకుండా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఓజిలి-గునుపాడు, నాయుడుపేట- కోట రోడ్లతోపాటు అనేక గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రోడ్లు పరిస్థితి దయనీయంగా మారింది. ఇటీవల కాలంలో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తుండడంతో కొన్ని చోట్ల గ్రావెల్, మరికొన్ని చోట్ల కంకర వేసి రోడ్లు వేశామని చెప్పుకుంటున్నారు. ఇప్పట్లో ఈ రోడ్లు మరమ్మతులకు నోచుకునేలా కనపించడం లేదు. నెల్లూరు నగరంలో మరీ దారుణంగా ఉంది. అపోలో సెంటర్ నుంచి జాతీయ రహదారికి వెళ్లే మార్గం నిత్యం ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో భారీ వాహనాలు వెళ్లడంతో రోడ్లు మొత్తం గుంతలు పడిపోయాయి. ప్రతి రోజూ పది లారీలు గుంతల్లో చిక్కుకుపోతే జెసిబిలు అక్కడే పెట్టుకొని, ఒక్క గంటకు రెండు వేల రూపాయల చొప్పున వ్యాపారాలు సాగించారు. భారీ వాహనాలు రాకుండా చేయడానికి మున్సిపల్ అధికారులు నిధులు ఖర్చుపెట్టి కాంక్రీట్ హైలెవల్ గేట్ ఏర్పాటు చేశారు. ఈ రోడ్డును వెంటనే పూర్తి చేస్తామని రూ.68 లక్షలతో మంత్రి శిలాఫలకం వేశారు. కాంక్రీట్ వేశారు తప్ప రోడ్డు మాత్రం వేయలేదు. రాష్ట్రంలో ఉన్న రోడ్ల దుస్థితిపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ ఏడాది జులై 17 నాటికి రోడ్లు అందంగా, అద్దంలా మారాలని అదేశాలు జారీ చేశారు. ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితులున్నాయి. ప్రభుత్వ తీరుపట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు మరింత దారుణంగా మారాయి. వాహనదారులు యాతన పడుతున్నారు. ప్రభుత్వాన్ని తిట్టుకుంటూ ప్రయాణం చేస్తున్నారు.

గుత్తేదార్లు పరార్..!

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ఆర్అండ్‌బి రోడ్డు మరమ్మతుల కోసం ఇటీవల వరుసుగా టెండర్లు పిలికారు. సుమారు. రూ.100 కోట్లకు పలుమార్లు ఆహ్వానించినా ఒక్క గుత్తేదారు ముందుకు రావడం లేదు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో ఎవరూ పనులు చేయడానికి సాహసించడం లేదు. పిఆర్ రోడ్ల పరిస్థితి మరింత అధ్వానంగా ఉంది. ఈ పనులు చేయడానికి ఎవరూ రాకపోవడంతో అది . కారులు ఒత్తిడి తట్టుకోలేక సెలవులపై వెళ్లినట్లు తెలుస్తోంది. మున్సిపల్ రోడ్లు ఇందుకు భిన్నంగా ఏమీ లేవు.

నెల్లూరునగరంలోని అపోలో నుండి జాతీయ రహదారికి వెళ్లే రోడ్డు భారీ గుంతలుపడ్డ దృశ్యం

మాట్లాడుతున్న ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్

బిసిల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులో సోమవారం 'బిసి సదస్సు' అట్టహాసంగా జరిగింది. తొలుత మార్కెట్ సెంటర్‌లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ నుంచి శభావేదిక వరకు ర్యాలీ చేపట్టారు. ముఖ్య అతిధి "ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం" రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లను ముందుంచారు. పార్లమెంటులో ఆమోదించబడిన మహిళా బిల్లు లో ఓబిసి మహిళా వాటా తేల్చాలని, ప్రతి జిల్లా పార్లమెంట్‌లో 'బీసీ'లకు మూడు టిక్కెట్లు కేటాయించాలని తదితర డిమాండ్లు ప్రస్థావించారు. బిసిలకు అభివద్ధికి దోహదపడే కార్యక్రమాలు ప్రభుత్వాలు చేపట్టాలన్నారు. విశిష్ట అధితిగా ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ పాల్గొని మాట్లాడారు. సభాధ్యక్షులుగా రాష్ట్ర సమన్వయకర్త బ్రహ్మశ్రీ గోనుగుంట బ్రహ్మానంద శర్మ వ్యవహరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సోమరాజు గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగల్లేశ్వరరావు, సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, విజయమ్మ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, తమ్మిశెట్టి రమాదేవి, గోలి తిరుపతిరావు,ప్రకాశం, నెల్లూరు జిల్లాల అధ్యక్షులు బి ఆంజనేయులు ఉన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న జెసి కూర్మనాథ్, అధికారులు

డిసెంబర్ 15 నుంచి

'ఆడుదాం ఆంధ్ర' క్రీడలు

ప్రజాశక్తి -నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వం గ్రామ స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించేలా 'అడుదాం - ఆంధ్ర క్రీడలు' కార్యక్రమాన్ని డిసెంబర్ 15వ తేదీ నుంచి 2024, ఫిబ్రవరి 3వ తేదీ వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జాయింట్‌క కలెక్టర్ కూర్మనాథ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో 'ఆడుదాం ఆంధ్ర' క్రీడల నోడల్ అధికారి ఆర్. కూర్మనాథ్, నగర పాలక సంస్థ కమిషనర్, అదనపు నోడల్ అధికారి వికాస్ మర్మత్, అసిస్టెంట్ కలెక్టర్ సంజనా సింహలతో కలిసి క్రీడోత్సవాలపై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర పభుత్వం గ్రామ స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించేందుకు డిశంబర్ 15వ తేదీ నుంచి 2024, ఫిబ్రవరి 3వ తేదీ వరకు నిర్వహించనుందన్నాఉ. క్రికెట్, వాలీబాల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖో-ఖో తదతర క్రీడలతోపాటు యోగ, టెన్నీ కాయిట్, మారథాన్ క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. 15 ఏళ్లు వయస్సు పై బడిన వారు ఈ క్రీడల్లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. జిల్లాలోని 768 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో 23,070 మ్యాచ్‌లు, మండల స్థాయిలో 39 మండలాల్లో 730 మ్యాచ్‌లు, 8 నియోజకవర్గాల స్థాయిలో 320 మ్యాచ్ లు, జిల్లా స్థాయిలో 70 మ్యాచ్‌లు మొత్తం అన్నీ స్థాయిల్లో కలిపి 24, 190 మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ టి. బాపిరెడ్డి, జిల్లా పరిషత్ సి.ఇఒ బి. చిరంజీవి ఉన్నారు.

ఎస్ఇ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి -నెల్లూరు

మనుబోలు మండలం, వీరంపల్లి సబ్ స్టేషన్ ఆపరే టర్ భానుచందర్ ను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘాల జెఎసి ఆధ్వ ర్యంలో సోమవారం నగరంలోని దర్గామిట్ట విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయాన్ని గిరిజనులు ముట్టడించారు. దీంతో పోలీసులు పెద్దఎత్తున పోలీసు బలగాలు వారిని అడ్డుకున్నారు.ఈ సందర్భంగా గిరిజన నేతలు పోలీ సుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. గిరిజన కుటుంబానికి న్యాయం చేయాలని గిరిజన సంఘ నాయకులు కెసి పెంచలయ్య డిమాండ్ చేశారు. ఈ పలువురు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి

ఎన్నికల్లో ఆదరించండి : శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు :వచ్చే ఎన్నికల్లో తనను ఆదరించాలని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రజలను కోరారు. ఆయన చేపట్టిన చేపట్టన 'ఒక్కడే - ఒంటరి'గా కార్యక్ర మం సోమవారం నాటికి 3వ రోజుకు చేరుకుంది. స్థానిక కొండాయపాలెం గేట్ నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డికి ప్రజలు తమ సమస్యలను చెప్పుకున్నారు. పెరిగిన కరెంటు చార్జీలతో అల్లాడిపోతు న్నామంటూ పలువురు చెప్పారు. సమస్యలన్నింటికీ త్వరలోనే పరిష్కారం లభిస్తుందని, రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఆదరించాలని ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి ప్రజలను కోరారు.

'మళ్లీ జగనే ఎందుకు కావాలంటే..

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్ర విభజన, కరోనా లాంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొని ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న జగనన్న సంక్షేమం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని జెసిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ తెలిపారు. సంక్షేమం అభివద్ధి కోసం జగనన్న కావాలనే సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ఈనెల 28వ తేదీన ఉప్పు చెరువు లోని సచివాలయం వద్ద మూడవ విడత ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు :అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు సిఎం సహాయనిధి వరమని ఎంఎల్ఎ మాను గుంట మహీధర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో కంచర్ల గోపికష్ణకు రూ 3.29 లక్షల సిఎం సహాయనిధి చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహీధర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యం భారీన పడి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి సిఎం సహాయ నిధి ఉపయో గపడుతుందన్నారు. ఈ సందర్భంగా గోపికష్ణ తనకు ఆర్థిక సాయం అందజేసినందుకు సిఎం జగన్ మోహన్ రెడ్డికి, ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు గ్రామ దేవత అంకమ్మ తల్లి దేవాలయ పున: నిర్మాణం ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి సారథ్యంలో పూర్తి చేసు కున్న విషయం భక్తులకు విధితమే. దేవాలయానికి మరింత ఆధ్యాత్మిక శోభ ఉట్టి పడేలా నూతనంగా నిర్మాణం చేపట్టిన అనివేటి మండప నిర్మాణానికి (విశ్రాంత ఉపాధ్యా యుడు)అన్నం రాజు చిదంబరం భార్య కష్ణవేణి, కుమారుడు రూ. 27 వేలను ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి సమక్షంలో స్థానిక వైసిపి కార్యాలయంలో సోమవారం కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొండూరి వసంతరావు, సూరం వేణుగోపాల్ రెడ్డి, హరిబాబు ఉన్నారు.

ఎంఎల్ఎ సమక్షంలో విరాళం అందజేస్తున్న దాత

నత్తనడకన 'జల్ జీవన్ మిషన్' పనులు

వలేటివారిపాలెంలో వృథాగా పడి ఉన్న వాటర్ పైపులు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :మండలంలో జరుగుతున్న జల్ జీవన్ నిర్మాణ పనులతో తీవ్ర జాప్యం జరుగుతుంది. ఇంటింటికి రక్షిత తాగునీరు అందించాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం గత రెండేళ్ల కిందట జల్ జీవన్ మిషన్ పథకానికి శ్రీకారం చుట్టింది క్షేత్రస్థాయిలో ఆశించిన మేర పురోగతి కల్పించడం లేదు. దీంతో ఏళ్ల తరబడి పనులు పూర్తికాని పరిస్థితి ఉంది. వలేటివారిపాలెం మండలంలోని 52 పనులకు సుమారు రూ 13 కోట్లు నిధులు మంజూరయ్యాయి వాటిలో 15 పనులు పూర్తయ్యాయి. 11 పనులు నిర్మాణంలో ఉన్నాయి. మిగిలిన పనులు టెండర్ల దశలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. గతంలో పనులు చేసిన గుత్తే దారులకు బిల్లులు మంజూరులో తీవ్ర జాప్యం జరిగింది. దీంతో కోట్లు విలువైన పనులు చేపట్టేందుకు టెండర్లు వేయడానికి ముందుకు రావడం లేదు నామినేటెడ్ పై ఇచ్చిన రూ 5 లక్షల లోపు పనులు కొన్ని గ్రామాల్లో పూర్తయ్యాయి. మండలంలో 52 పనులకు గానూ సుమారు 13కోట్లు మంజూరు కాగా ఇప్పటికీ కొన్ని పనులు టెండర్ దశలోనే ఉన్నాయి. చాలా గ్రామాల్లో తాగు నీటి కోసం కుళాయిలు వద్ద బిందెలతో నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది. చేతి పంపులు రక్షిత మంచినీటి పథకాలు సిపిడబ్ల్యూ ఎస్‌స్కీమ్‌ల ద్వారా ఏటా తాగునీటి పథకాల నిర్వహణకు కోట్లు ఖర్చు చేస్తున్నా తాగునీటి కోసం ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. 2024 మార్చి నెలాఖరు లోపు ప్రతి ఇంటికి కులాయి అమర్చాలని లక్ష్యాన్ని నిర్దేశించింది.

లోపించిన నాణ్యత

తాగునీటి పైపులైను పనుల్లో నాణ్యత లోపిస్తోంది. వీటిపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ కొరవడింది. నిత్యం సెట్ కాన్ఫరెన్స్‌లు ప్రజా ప్రతినిధులు సభలు సమావేశాలు వంటి వాటి వల్ల పూర్తి స్థాయిలో అధికారులు దష్టి సాధించలేకపోతున్నారని చెబుతునా్రు. దీంతో గుత్తేదారులు ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్నారు. పైప్ లైన్ కోసం తవ్విన గోతిలో అడుగు బాగాన కనీసం నాలుగు అంగుళాలు మేర ఇసుకపోయాలి. అనంతరం మట్టితో నింపి వేయాలి. కానీ ఎక్కడ ఆ విధంగా పనులు జరగడం లేదు.

నాణ్యతను పరిశీలిస్తాం..
శిరీష, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ

దీనిపై ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శిరీష ప్రజాశక్తికి వివరణ ఇచ్చారు. జరుగుతున్న పనులు పరిశీలిస్తామని, పరిశీలించి నాణ్యంగా పనులు త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వలేటివారిపాలెంలో నిలిచిన జల్ జీవన్ వాటర్ ట్యాంక్ పనులు

మిస్టర్ ఆంధ్ర పోటీల్లో

'ప్రకాశం' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఈసిఈ విద్యార్థి సయ్యద్ అలీం మిస్టర్ ఆంధ్ర 27వ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్-2023లో రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నాడని కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య అభినందించారు. అనకాపల్లి జిల్లా యలమంచిలో పంచముఖి హనుమాన్ ఫిట్ నెస్ జిమ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి 150 మంది బాడీ బిల్డర్లు పోటీల్లో పాల్గొని తమ శరీర సౌష్టవాన్ని ప్రదర్శించారు. తమ కళాశాల విద్యార్థి ఈ ఘనత సాధించడంతో కళాశాలలో పండుగ వాతావరణం నెల కొందన్నారు రామయ్య తమ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలను అధిరోహించడం చాలా గర్వంగా ఉందన్నారు. తమ కళాశాల విద్యార్థులను రాష్ట్రీయ, దేశస్థాయి ఆటల పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహించడం ఎప్పటినుంచో ఉన్న ఆనవాయితీ అన్నారు. జబర్దస్త్ లో పేరు ప్రఖ్యాతలు గాంచిన ఆది కూడా తమ కళాశాల పూర్వ విద్యార్థి అవ్వడం తనకు చాలా సంతోషాన్ని స్తుందన్నారు.అలీం ప్రకాశం కళాశాలలో ఉన్న సమయంలో 2021 సంవత్సరంలో శ్రీకాకుళంలో మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీల్లో ఐదవ స్థానాన్ని, విజయవాడలో మూడో స్థానాన్ని సాధించడంతో పాటు, అమలాపురంలో జాతీయస్థాయి జూనియర్ బాడీ బిల్డింగ్ పోటీల్లో పాల్గొని కళాశాలకు గర్వకారణంగా నిలిచారని కళాశాల టెక్నికల్ డైరెక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ కొనియాడారు. కళాశాలతో పాటు, కందుకూరు పట్టణానికి బాడీ బిల్డింగ్‌లో రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకురావడం తనకు ఆనందాన్ని కలిగించిందన్నారు. జనవరిలో భువనేశ్వర్ లో జరగబోయే జూనియర్ మిస్టర్ ఇండియా పోటీలో పాల్గొంటున్న అలీం కు శుభాకాంక్షలు తెలిపారు .కళాశాలలో చదువుతో పాటు వివిధ బాడీ బిల్డింగ్ పోటీలలో పాల్గొనడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయ సహకారాలను అందించిన తన నాన్న సయ్యద్ కరిముళ్ళ కు, కళాశాల మేనేజ్మెంట్‌కు మరియు అధ్యాపకులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. అలీం.సాధారణ కుటుంబ నేపథ్యం ఉన్న అలీం సాధించిన ఘనతను అభినందిస్తూ , భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ హరిబాబు, అధ్యాపకులు ఆకాంక్షించారు.

బహుమతి అందుకుంటున్న ప్రకాశం విద్యార్థి

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని కొండి కందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య కోరారు. మండలంలోని కొండి కందుకూరులో వికసిత్ భారత సంకల్పయాత్ర కార్యక్రమం సోమవారం నిర్వహించారు. సర్పంచ్ బ్రహ్మయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి సంక్షేమ కార్యక్ర మాలతో పాటు ప్రజలలో అవగాహన కల్పించేందుకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సంకల్పిం చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రధా నంగా గిరిజనులు, ఆదివాసుల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రణాళికలు, చర్యలు గురించి ప్రజలకు వివరించడం దీని ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. తొలుత ఇఒఆర్‌డి చంద్రసేన్ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉధ్యేశాన్ని వివరించి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు డాక్టర్ అనసూయ, కషి విజ్ఞాన కేంద్రం సి టి ఆర్ ఐ సీనియర్ శాస్త్రవేత్త డా.జి. ప్రసాద్ బాబు, కందుకూరు మండల వ్యవసాయ అధికారి రాము, మెడికల్ అధి కారిని షేక్ జూవేరిమాట్లాడారు. ఇంకా ఎపిఒ సుజాత, ఎపిఎం శ్రీనివాసులు వారి పథకాలను రైతులకు వివరించారు. ఉప సర్పంచి బ్రహ్మయ్య, సచివాలయ సిబ్బంది, ఆర్.బి.కె. సిబ్బంది ఉన్నారు.

వలేటివారిపాలెంలో పూజలు నిర్వహిస్తున్న మహిళలు

ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

మండలంలోని పోకూరు, రోల్లపాడు, వలేటివారిపాలెం కలవల్ల కొండ సముద్రం తదితరు గ్రామాలలో సోమవారం కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలతో శివాలయాలు కిటకటలాడాయి మహిళా భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో శివాలయాలకు వెళ్లి దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఉపవాసాలు ఉండి మొక్కులు తీర్చుకున్నారు. వలేటివారిపాలెం రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. శివాలయంలోని భ్రమరాంబికా దేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శివలింగం తదితర దేవతామూర్తులను రకరకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు అనంతరం భక్తులు అన్నదానం నిర్వహించారు.

గుడ్లూరు : కార్తీక మాసం సందర్భంగా గుడ్లూరులోని దేవాల యాలు సోమవారం భక్తులతో కిటకిట లాడాయి. మండలంలోని వందలాది మంది భక్తులు కొందరు రామాయపట్నం బీచ్ దగ్గరికి వెళ్లి వన భోజనాలు చేపట్టారు. రామాయపట్నం బీచ్ కిటకిటలాడింది.

నాడు-నేడు పనుల్లో పారదర్శకత ముఖ్యం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 157అంగన్‌వాడీ భవనాలకు నాడు-నేడు 2వదశ కింద మరమ్మతులు చేసేందుకు నిధులు కూడా సిద్ధంగా ఉన్నాయని, చేపట్టే పనుల్లో పారదర్శకత అవసరమని ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన అన్నారు. కోవూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించిన పనులు మంజూరైన అంగన్‌వాడీ కార్యకర్తలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు-నేడు రెండవ దశలో కోవూరు ప్రాజెక్టులో మంజూరైన అంగన్‌వాడీ భవన సంబంధించి చేపట్టే మరమ్మతులు కేంద్రాలు పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా ఉండాలన్నారు. ముఖ్యంగా ఈ పనులకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలను పాటించాలన్నారు. ముఖ్యంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి సంబంధించి మదర్ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా వీటికి సంబంధించి బ్యాంక్ ఖాతాలు కూడా వెంటనే ఓపెన్ చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు హక్కులతో పాటు వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించినప్పుడే ఉపయోగంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు సిడిపిఒ జ్యోతి, ఎసిడిపిఒ అరుణ, సూపర్‌వైజర్లు ఎ.శకుంతల, ఎ.రాధిక, ప్రమీల, పద్మ, ప్రసన్న, సుమిత్ర, నిర్మల, నాగభూషణమ్మ, ఉమా, రమణిలు పాల్గొన్నారు.

క్రీడాపోటీలను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-బిట్రగుంట

ప్రభుత్వ ఆధీనంలో నిర్వహించే 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలను విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి పరిమళ పేర్కొన్నారు. స్థానిక బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబంధించి మండల ప్రత్యేక అధికారి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పరిమళ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ సచివాలయాల పరిధిలో ప్రారంభం అయ్యాయని, అందరూ రిజిస్ట్రేషన్ చేసుకుని క్రీడలలో పాల్గొనాలని అందరిని కోరారు. సచివాలయ పరిధిలో పది గేములు ఉంటాయని, క్రీడలకు సంబంధించిన నాలుగు టీములు ఉండాలని, రిజిస్ట్రేషన్ చేసుకొని సచివాలయం పరిధిలో 5 క్రీడల సంబంధించి 20టీములు ఉండాలని తెలిపారు. విశ్వనాథరావుపేట పంచాయతీ పరిధిలో రిజిస్ట్రేషన్ పరిశీలించారని తెలిపారు. కొంతమంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ కూడా చేయించారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండారి మంజుల, ఉపసర్పంచ్ పెండ్ర వెంకటేశ్వర్లు, స్థానిక సీనియర్ నాయకుడు గుండారి శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు పద్మమ్మ, ఎంపిడిఒ ఏకే సుందర్ రాజ్, ఎంఇఒ వెంకట సుబ్బారావు, మండల వ్యవసాయశాఖ అధికారి నరసింహారావు, పంచాయతీ కార్యదర్శులు మహబూబ్ బాషా, పారాతాలల పిడిఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

బిఎల్‌ఒలు విధిగా విధులు నిర్వహించాలి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి పోలింగ్ బూత్ అధికారి వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ముదా వైస్‌ప్రెసిడెంట్ కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాపిరెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశం మందిరంలో సోమవారం బిఎల్‌ఒలు, సూపర్‌వైజర్లకు ప్రత్యేక అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల నుంచి పట్టణాలకు వేరే ప్రాంతాలకు వెళ్లిన వారు, మృతిచెందిన వారి ఓట్లను తొలగించే విషయంలో ఎన్నికల కమిషన్ ఇచ్చిన నియమ నిబంధనల లోబడి పారదర్శకంగా చేపట్టాలన్నారు. ముఖ్యంగా ఉపాధి కోసం మైగ్రేట్ అయిన వారి వివరాలు గుర్తించి వారి ఓట్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి బిఎల్ఒ వారివారి పరిధిలో ఇంకా ఎవరైనా 18 సంవత్సరాలు నిండి ఓటు నమోదు చేసుకోకపోతే అటువంటి వారిని డిసెంబర్ 9వ తేదీలోగా ఓటు నమోదు చేసుకునేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా 10మందికి మించి ఒకే డోర్ నెంబర్లో ఓటరు నమోదై ఉంటే అటువంటి వారిని మరోసారి నిశితంగా పరిశీలించాలన్నారు. నియోజకవర్గ పరిధిలో ఫారం- 6,7,8కు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని, ఆ దరఖాస్తులు నిశితంగా పరిశీలించి సకాలంలో వాటిని ఆన్‌లైన్ నమోదు చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో తహశీల్దార్ ఎం.పద్మజ ఎంపిడిఒ శ్రీహరి, పలు సూచనలు చేశారు. ఈ అవగాహన సదస్సులో డిప్యూటీ తహశీల్దార్ ఇలియాజ్, సూపర్వైజర్లు ఉన్నారు.

ఎంఎల్‌ఎ చొరవతో పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-కొడవలూరు

ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చొరవతో 99మంది సాగు అనుభవదారులకు పట్టాల పంపిణీకి రంగం సిద్ధమైంది. మండలంలోని పెయ్యాల పాలెంకు చెప్పిన 99 మంది రైతులకు సుమారు 50 ఎకరాలను 35యేళ్లుగా సాగు చేసుకొంటున్నారు. భూమికి సంబంధించి సాగుదారులకు ఎలాంటి పట్టాలు లేకపోవడంతో ప్రభుత్వ రాయతీలకు దూరమవుతూ ఇబ్బందులెదుర్కొంటున్నారు. గతంలో ఎంతోమంది అధికారులు నేతలకు బాధ్యతలు మొరపెట్టుకున్నా ఫలితం కనిపించలేదు. 2019 ఎన్నికలలో ఎంఎల్‌ఎగా గెలిపించిన నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఎంతోకాలంగా భూమిని నమ్ముకుని బతుకుతున్న సన్నకారు రైతులందరికీ పట్టాలిప్పించేలా చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగానే అసైన్డ్‌మెంట్ కమిటీ చైర్మన్ ఎంఎల్‌ఎ ప్రసన్నకుమార్ రెడ్డి పట్టాలకు సంబంధించిన ఫైల్‌పై తహశీల్దారు రమాదేవి ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం సమక్షంలో నార్త్ రాజుపాలెంలో సోమవారం సంతకాలు చేశారు. దాదాపు పట్టాల ప్రక్రియ పూర్తయినందున త్వరలోనే బాధ్యత రైతులందరికీ పట్టాలు పంపిణీ చేయనున్నట్లు ఎంఎల్‌ఎ తెలిపారు. గండవరపు సొసైటీ చైర్మన్ నాగ శ్రీనివాసులు రెడ్డి, నాయకులు కాకి సుమన్, మాణిక్యరావు, శ్యాంసుందర్ రెడ్డి, దత్తాత్రేయులు ఉన్నారు.

యథేచ్ఛగా ప్రభుత్వ భూమి కబ్జా..

- కబ్జా స్థలంలో సిపిఎం నేతలు పరిశీలన
- భూమిని కాపాడాలని ఆర్‌డిఒకు వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరులో ప్రభుత్వ భూముల భూకబ్జాపై సమగ్ర విచారణ జరపాలంటూ ఆర్‌డిఒ కె.మధులతకు సోమవారం స్పందనలో వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి కొప్పోలు డేవిడ్ రాజు విలేకర్లతో మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. సిపిఎం నేతలుగా తాము ప్రభుత్వ, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఈ భూ కబ్జాలకు అడ్డూఅదుపు లేకుండా, ఆ క్రమంలో కొనసాగుతున్నాయన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

నెల్లూరు పాలెం టిడ్కో వైపునకు వెళ్లే క్రమంలో దాదాపు 1/2 కిలోమీటర్ వ్యాపార సముదాయాల కోసం ఆక్రమించి కట్టుకున్నారని తెలిపారు. అదే క్రమంలో సోమశిల రోడ్డులో కొన్ని ఆక్రమణలు జరుగుతున్నాయని తెలిపారు. రాత్రికి రాత్రే జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఎదుట భాగాన ప్రహరీ గోడ ఆనుకుని దాదాపు 20అంకణాల స్థలాన్ని ఆక్రమించి చదును చేసుకున్నారని తెలిపారు. ఎవరికి వాళ్లు ఇష్టానుసారంగా ఆక్రమించుకుంటుంటే అధికారులు ఎందుకు చూసీచూడనట్టుగా ఉంటున్నారని ప్రశ్నించారు. ఆత్మకూరు పట్టణ ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకోక ముందే అధికారులు స్పందించి వెంటనే దర్యాప్తు జరిపించి వాళ్లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిపిఎం తరపున తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. అధికారులు స్పందించకపోతే ప్రజా ఆందోళనకు సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని, సిపిఎం నాయకులు ఎం.నాగేంద్ర, ఐద్వా నాయకురాలు గుల్జర్ బేగం ఉన్నారు.

ప్రజల విజ్ఞప్తితో సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-ఉదయగిరి

పట్టణ రచ్చబండ సమావేశంలో రజకవీధి ప్రజలు కంపచెట్లు చెత్త తొలగింపు విజ్ఞప్తితో జిల్లా కోఆప్షన్ సభ్యులకు పట్టణ అధ్యక్షులు షేక్ గాజుల తాజుద్దీన్ చర్యలు చేపట్టారు. సోమవారం పట్టణంలోని రజకవీధిలో బిట్ -3 ఎంపిటిసి మట్ల శాంతి వీధుల్లో కురుస్తున్న వర్షాలను దృష్టిలో విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా స్థానికులు పాములు, తేళ్ల విషకీటకాలు సంచారం భయాందోళన గురి చేస్తున్నాయని, తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారని తెలిపారు. స్పందించిన తాజుద్దీన్ మట్ల సోదరులు రామయ్య, లక్ష్మయ్య సహకారంతో రజకవీధిలో వేపుగ పెరిగిన కంపచెట్లు పేరుకుపోయిన చెత్తను పలు సమస్యలను తెలుసుకుని జెసిబితో తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు, పెంచలయ్య, కొండయ్య, శ్రీను మాట్లాడుతూ రచ్చబండ సమావేశంలో మేము తెలిపిన సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవడం సంతోషంగా ఉందని సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డికి పట్టణ అధ్యక్షులు జెడ్‌పి సభ్యులు కోఆప్టెడ్ షేక్ గాజుల తాజుద్దీన్, ఎంపిటిసి మట్ల శాంతికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నకీబ్, మొహమ్మద్, కరీం, దస్తగిరి, అహ్మద్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

'బొల్లినేని'ని విమర్శించడం హేయం

ప్రజాశక్తి-కావలి

ఉదయగిరి నియోజకవర్గంలోని సీతారామపురం మండల వైసిపి నేత చింతంరెడ్డి వెంకట సుబ్బారెడ్డి వాట్సాప్‌లో, ఫేస్‌బుక్‌లో మాజీ ఎం.ఎల్.ఎ. ఉదయగిరి టిడిపి ఇన్‌ఛార్జ్ బొల్లినేని రామారావును కించపరుస్తూ, దూషించడం దారుణమని, హేయమైన చర్య అని ప్రముఖ న్యాయవాది, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు ప్రకటనలో పేర్కొన్నారు. బొల్లినేని విలువలు కలిగిన రాజకీయ నాయకుడని, ఎవ్వరిని ఇబ్బంది పెట్టడం కానీ, కక్ష సాధింపులు చేయడం గానీ తెలియని వ్యక్తి అని తెలిపారు. అలాంటి సౌమ్యుడైన బొల్లినేని వెంకట రామారావును చింతంరెడ్డి వెంకట సుబ్బారెడ్డి దూషించడం తగదని ఆయన హితవు పలికారు. సదరు వింతం సుబ్బారెడ్డిపై పోలీసు రిపోర్ట్ ఇవ్వడం జరిగిందని, ఈ విషయమై బొల్లినేని తరుపున న్యాయ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని పొట్లూరు హెచ్చరించారు.

జిల్లా కోఆర్డినేటర్‌గా బీద లక్ష్మానంద

ప్రజాశక్తి-కావలి

ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేయర్ల సంఘం జిల్లా కో-ఆర్డినేటర్‌గా బీద లక్ష్మానంద ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బోగోలు మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన ప్రముఖ రక్తదాత చైతన్యకర్త, స్వచ్ఛంద రక్తదాత, లైఫ్ ఇన్ ఫోర్స్ సంస్థ బోగోలు మండల బిట్రగుంట గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సర్వేయర్‌గా పనిచేస్తున్న బీద లక్ష్మానందను సోమవారం విజయవాడ ఎపిఎన్‌జిఒ హోంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేయర్ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మధుబాబు బూరాడ ఆధ్వర్యంలో జరిగిన స్టేట్ సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్‌గా బీదలక్ష్మానందను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ లక్ష్మానంద మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పనిచేస్తున్న ప్రతి గ్రామ సర్వేయర్లకు ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేయర్లకు సంఘం అండగా నిలబడుతుందని తెలిపారు. వారి సమస్యలను సంబంధిత పైఅధికారులకు తెలిపి వాటికి పరిష్కారమార్గం చూపే విధంగా పాటు పడుతుందని తెలిపారు. సమావేశంలో జిల్లాలోని ఇందుకూరుపేట మండలంలో పల్లిపాడు గ్రామంలో పని చేస్తున్న చీమల అంకయ్య జిల్లా నుండి స్టేట్ కో-ఆర్డినేటర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

విట్స్ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-కావలి

2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్ యూనివర్సిటీ షటిల్ బాడ్మింటన్ సింగిల్స్ టోర్నమెంట్స్‌కు క్రీడాకారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా కర్నూల్ రవీంద్ర ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించే పోటీలలో కావలి విట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జి.తరుణ్, జి.ఇస్వంత్‌లు ఎంపికయ్యారు. వారిఎంపిక ఎంతో సంతోషరమైన విషయమని కళాశాల సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ పి.భాస్కరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఇద్దరు విద్యార్థులు తమిళనాడు రాష్ట్రంలోని రాయావేలూరు విట్ కాలేజ్లో నిర్వహించబోయే సౌత్‌జోన్ షటిల్ బాడ్మింటన్ సింగిల్స్, విభాగానికి సంబంధించిన టోర్నమెంట్‌లో పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.దత్తాత్రేయ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జరిగిన అభినందన సభలో ఫిజికల్ డైరెక్టర్ ఏడుకొండలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

'కాకర్ల' ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఉదయగిరి : కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత టిడిపి నాయకులు కాకర్ల సురేష్ నియోజకవర్గంలో విస్తృత పర్యటన చేసి పలువురికి ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని వింజమూరు మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన ఉప్పు మస్తాన్ ప్రమాదవశాత్తు నడుమును కోల్పోగా చల్ల రమణయ్య కిడ్నీ సమస్యతో బాధపడుతుండగా వెంటనే తక్షణ ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం గాయత్రీ నగర్‌లోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. దుత్తలూరు మండలంలోని నరవాడ పంచాయతీ వెంగమాంబ ఎస్‌టి కాలనీలో 15 కుటుంబాలకు మేకపాటి మాలాద్రి నాయుడు చొరవతో వారి జీవనాధారమైన తీన్మార్ బ్యాండ్‌కు తక్షణ ఆర్థికసాయం రూ.50 వేలను అందజేశారు. ఉదయగిరి మండలంలోని నేలటూరు పంచాయతీ రైస్‌మిల్లు వద్ద 188వ రోజు సంజీవిని ఆరోగ్య రథం అందిస్తున్న ఉచిత వైద్యసేవలను ఆయన పర్యవేక్షించారు. 136మంది గ్రామస్తులు డాక్టర్లు వివిధ ఆరోగ్య సమస్యలను పరిష్కరించగా వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. అలాగే ఇటీవల శివాలయం సమీపంలో వెలువడిన విగ్రహాల ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు డయాల సిస్ పేషెంట్‌కు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్‌ను బాధిత కుటుంబాలు స్థానికులు అభినందనలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి సిపిఎం వినతి

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలో నెలకొన్న పారిశుధ్య, విష జ్వరాలు, డ్రెయినేజీ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయంలో ఎఒ మస్తాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ మండలంలోని చిలకలమర్రి, మంచాలపల్లి, అనంతసాగరం, తదితర గ్రామాలలో టైఫాయిడ్, మలేరియా లాంటి విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారని తెలిపారు. విషజ్వరాల వల్ల రక్తకణాలు తగ్గడంతో రోగులు వేల రూపాయలు ఖర్చు పెట్టుకుని ప్రయివేట్ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. అనేక గ్రామాలలోని పల్లెలలో పారిశుధ్యం పూర్తిగా లోపించి దోమలు వ్యాప్తి చెందడానికి ప్రధాన కారణం అవుతున్నాయన్నారు. దానివల్ల విషజ్వరాల వ్యాప్తి జరుగుతుందన్నారు. వెంటనే మండల అధికారులు అన్ని సచివాలయాల పరిధిలోని గ్రామాలలో హెల్త్ సర్వేలు, రక్త పరీక్షలు నిర్వహించి మెడికల్

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

క్యాంపులు నిర్వహించాలని కోరారు. మండల కేంద్రంలో వర్షపు నీళ్లు వెళ్లే డ్రెయినేజీ మార్గాలన్నీ మూసుకుపోవడంతో వర్షపు నీళ్లు వెళ్లే మార్గం లేక రోడ్లపై నిలబడి, ఇళ్లల్లోకి నీళ్లు చేరుతున్నాయని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి కాలువలలో పేరుకుపోయిన చెత్తను తీసి శుభ్రం చేసి, వర్షపు నీళ్లు పోయే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బరాయుడు, వేము పెంచలయ్య, గాడి సుధాకర్, ఉప్పలపాడు మస్తాన్, తిరుపతి నాయుడు పాల్గొన్నారు.

ప్రజాశ్రేయస్సే జగనన్న లక్ష్యం : మేకపాటి

ప్రజాశక్తి-జలదంకి

బడుగు బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సే రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చోడవరం గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ వల్లంరెడ్డి సుబ్బమ్మ అధ్యక్షతన సచివాలయం కన్వీనర్ వల్లంరెడ్డి నర్సారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేకపాటి విచ్చేశారు. ఈ సందర్భంగా మేకపాటికి సర్పంచ్ వల్లంరెడ్డి సుబ్బమ్మ సచివాలయం కన్వీనర్ నర్సారెడ్డిలు ఘన స్వాగతం ఏర్పాటు చేశారు. కావలి కొండాపురం కూడలి నుండే భారీగా జనం చేరి మేకపాటికి జగనన్నకు జేజేలు పలికారు. మంగళ వాయిద్యాలతో పాటు మహిళలు హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఇక్కడ ఏర్పాటులను చూసి మేకపాటి చలించి పోయారు. గడపగడపకు వెళ్లినప్పుడు ప్రజల నుంచి వచ్చిన స్పందనకు మురిసిపోయారు. నర్సారెడ్డి భుజం తట్టి సుబ్బమ్మను దగ్గరకు పిలిచి గ్రామంలోని సమస్యల పరిష్కారానికి ఎప్పుడొచ్చి తలుపు తట్టిన వెనువెంటనే స్పందిస్తామంటూ హామీనిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పాల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ

సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేస్తున్న మేకపాటి

కార్యక్రమంలో ఎంపిడిఒ బి సింగయ్య, తహశీల్దార్ బివి రమణారావు, మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కమదన్ మోహన్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జలదంకి సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, సొసైటీ డైరెక్టర్లు గొట్టిపాటి ప్రసాద్ నాయుడు, సర్పంచులు రావి ప్రసాద్ నాయుడు, తమ్మినేని సతీష్ బాబు, కృష్ణారెడ్డి, చోడవరం మాజీ సర్పంచ్ ననూశీరి ఆరోన్ నాయకులు పుచ్చ కట్ల వెంకటేశ్వర్లు యాదవ్, గుమ్మిడి రమేష్, కాకాణి మహదేవయ్య, గుర్రం జగ్గయ్య నాయుడు, ఇర్మియ, విజయ్ కృష్ణ, నన్నూరి ఎలమందయ్య, నన్నూరి సామెల్, అన్ని శాఖల అధికారులు సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఉపాధి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించాలి

ప్రజాశక్తి-కావలి : రూ.6కోట్లతో నిర్మించిన గిరిజన ఉపాధి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. గిరిజన యువత ఉద్యోగాలు రాక నేరాలకు పాల్పడుతున్నారని వారికి వెంటనే ఉపాధి కల్పించాలని కోరారు. సోమవారం ఈ విషయమై కావలి ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా చేసి ఆర్‌డిఒ వి.కె. శీనానాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి డివిజన్ బోగోలు మండలంలోని కప్పారాళ్ల తిప్ప దగ్గర గురుకుల పాఠశాలకు ఎదురుగా గిరిజన ఉపాధి శిక్షణ కేంద్రాన్ని టిడిపి ప్రభుత్వం హయాంలో రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించారని తెలిపారు. అక్కడ ఉపాధి కోసం గిరిజన, దళిత యువతీ యువకులకు వివిధ రంగాలలో అనగా మోటారు వైండింగ్, హౌస్ వైరింగ్, సెల్‌ఫోన్ రిపేరింగ్, బ్యూటీ పార్లర్ కుట్టు శిక్షణ కేంద్రం, డిజైన్ టెక్నాలజీ, ఆటో, స్కూటర్ రిపేరింగ్ మొదల్కైన వాటిపై స్వయం ఉపాధి కోసం శిక్షణ ఇచ్చి నెలకు రూ.5వేలు ప్రతి ఒక్కరికి స్టైఫండ్ ఇచ్చేవారని తెలిపారు. శిక్షణ పూర్తి అయిన తరువాత రూ.2 లక్షలు

బ్యాంకు రుణాలకు సిఫార్సు చేసి ఎస్.సి., ఎస్.టి. కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చేవారన్నారు. ఈ విధంగా ఉన్న రూ.6 కోట్ల బిల్డింగ్‌ను నిర్వీర్యం చేశారని తెలిపారు. ఈ గిరిజన శిక్షణ కేంద్రాన్ని ఎలాంటి ప్రయోజనం వదలివేయడం అన్యాయమని తెలిపారు. తద్వారా గిరిజన, దళిత యువత అనేక నేరాల వైపు దృష్టి సారించి, జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. శిక్షణ ఇచ్చి ఉంటే గిరిజన యువతీయువకులు అనేక ప్రయోజనాలు పొందేవారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి ఆ శిక్షణ కేంద్రంలో కావలి డివిజన్లో ఉన్న అన్ని మండలాల్లోని దళిత గిరిజన యువకులకు శిక్షణ ఇచ్చి వివిధ రంగాల్లో ఉపాధి కల్పిస్తే వారి జీవితాలను చక్కదిద్దుకుంటారని ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. జరుగుమల్లి విజయరత్నం, లక్ష్మినర్సు, జెడ్డా వాసు, ఎం.మోహన్‌రావు, ప్రసాద్ పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నేత్రదానం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం, కచేరిమిట్టకు చెందిన అలహరి వెంకటేశ్వర రావు (84) వృద్ధాప్యంతో సోమవారం మరణించగా, కుటుంబ సభ్యులు రెడ్‌క్రాస్ సహకారంతో వారి నేత్రాలను దానం చేశారు. నెల్లూరు మోడరన్ కంటి ఆసుపత్రి సిబ్బంది కార్నియాలను సేకరించారు. ఈ సందర్భంగా నేత్రదాత కుమారుడు శ్రీధర్ మాట్లాడుతూ తమ సమీపబంధువు, రెడ్‌క్రాస్ రక్తకేంద్రం నిర్వహణ కమిటీ సభ్యులు డాక్టర్ నక్కా రేవంత్‌కుమార్ ప్రేరణతో తమతండ్రి నేత్రాలను దానం చేశామన్నారు. చనిపోయిన వారి నేత్రాలను కాటికి పంపకుండా కార్నియాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపు కల్పించడం తమకు ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో నేత్రదాత వెంకటేశ్వర రావు కుటుంబసభ్యులు అలహరి ప్రమీలమ్మ, శ్రీధర్, గిరిధర్, విశ్రాంత ఉపాధ్యాయులు నక్కా సాయిరాం, డాక్టర్ రమ్య, మోడరన్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

29న గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలం లోని అప్ప సముద్రం సచివాలయం పరిధిలో 29న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ దేవరకొండ ఈశ్వరమ్మ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అపసముద్రం సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. సచివాలయ సిబ్బంది వలంటీర్లు అందుబాటులో ఉండాలన్నారు.

అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలి

ప్రజాశక్తి-కావలి

అవినీతి వ్యతిరేక చట్టాలపై అవగాహన పెంచుకొని, గాంధీజీ కలలు గన్న, అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలని లోక్‌సత్తా ఉద్యమనేత ఎం.మలకొండారెడ్డి కోరారు. ఆయన మాట్లాడుతూ అవినీతి వెతిరేక చట్టాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. దేశ ఆర్థిక, రాజకీయ, సామాజిక పురోగతికి అవినీతి ఒక ప్రధాన అవరోధం అని తెలిపారు. ముఖ్యంగా అవినీతిని నియంత్రించడానికి కేంద్ర స్థాయిలో సివిసిసిబిఐ లోక్‌పాల్ రాష్ట్ర స్థాయిలో ఎసిబిసిఐడి లోకయుక్తా ద్వారా అవినీతిని నిర్మూలించడానికి కృషి చేస్తున్నారన్నారు. లంచం ఇవ్వడం, తీసుకోవడం నేరం అని తెలిపారు. పెరుగుతున్న అవినీతిని నియంత్రణ చేయడానికి ప్రజా ప్రతినిధులు, పౌర సంస్థలు నిరంతరం కృషి చేయాలని కోరారు.

CHANGE OF NAME

I, KARNATI BRAHMA REDDY S/o KARNATI VENKATA SUBBAIAH (Old Name) bearing Passport No. K3148269 residing at 25-9-263, 5th Cross Road, Z.P colony, Nellore 524004,SPSR Nellore Dt. (A.P) would henceforth be known as **KARNATI BRAHMA REDDY S/o KARNATI VENKATA SUBBA REDDY(New Name).**

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర మనుమరాలు శ్రీనిత్య చౌదరి 11వ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం రాత్రి కావలి ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్‌లోని లక్ష్మి ఫర్నిచర్ అండ్ హోం నీడ్స్ షాపు ఎదుట పేదలకు బిరియాని, దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు చేతులమీదుగా ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ అమెరికాలో ఉన్న తమ ప్రియతమ నాయకులు మన్నవ రవిచంద్ర రెండవ కుమారుడు శ్రీరాంచౌదరి కుమార్తె మన్నవ శ్రీనిత్య చౌదరి 11వ పుట్టిన రోజును పురస్కరించు కుని పేదలకు వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పుట్టిన రోజు జరుపుకున్న శ్రీ నిత్య చౌదరి నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర, కావేటి చిన్నకోటయ్య, మంచాల ప్రసాద్, ఆత్మకూరు నాగరాజు, గొట్టిపాటి కొండప నాయుడు, రాము, నల్లమోతు శ్రీనివాసులు, కమ్మిశెట్టి వెంకట రమణయ్య, కావేటి శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మన్నవ శ్రీనిత్యచౌదరి

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 281 / 2023

M/s. Canara Bank, Ce-Syndicate Bank), Rep. by its **Chief Manager,** Main Branch, Brindavanam, Nellore, SPSR Nellore District. - Plaintiff
Vs
1. M/s. Pensi Cool Jone, Prop. **Chilakuri Penchala Prasad Rao,** and 1 others - Defendants

Notice

To,
D1. M/s. Pensi Cool Jone, Prop. **Chilakuri Penchala Prasad Rao,** S/o **Sreeramulu,** R/o D.No. 26-2-1787, Vedayapalem, Nellore City, SPSR Nellore District.
D2. M/s. Ch. Lavanya, D/o **Sreeramulu,** R/o D.No. 26-2-1785, Vedayapalem, Nellore City, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే15-12-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.చందన, బి.కాం., బి.ఎల్.,
ఎం.ఉపేంద్ర, బి.ఏ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

In the Court of the 1st Addl. District Judge : Nellore
I.A.No. 60/2022
A.S.No. 42/2021

1. **Moduga Ramakrishna**
2. **Moduga Prabhakar Rao**
- Petitioners / Appellants / Plaintiffs
Vs
1. **Moduga Swarajya Lakshmi** and 6 others
- Respondents / Respondents / Defendants

To,
R1. **Moduga Swarajya Lakshmi,** W/o **Visweswara Rao,**
R2. **Moduga Karuna,** S/o **Visweswara Rao,**
R3. **Moduga Vinay,** S/o **Visweswara Rao,**
Respondents 1 to 3 are resident of Plot No.202, Sai Bhargavi Apartments, Near R& B. Guest House, Kavali Town, SPSR Nellore District.
R5. **Moduga Prabhavathi,** W/o Late **Gangadhar Rao,** Resident of House No. 10-30-7/5, Thufan Nagar, Beside Budamagunta Railway centre, Kavali Town, SPSR Nellore District.
R7. **Moduga Durga Prasad,** S/o Late **Gangadhar Rao,** Resident of House No. 10-30-7/5, Thufan Nagar, Beside Budamagunta Railway centre, Kavali Town, SPSR Nellore District.

నోటీసు

పై నెంబరు కేసులో పిటిషనర్లు / అప్పీలెంట్స్ / వాదులు మీ మీద పై వారి కోర్టులో Interfering Possession and enjoyment I.A.No.60/2022 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్ మీ నోటీసు నిమిత్తం **తే.5-12-2023** దికి వాయిదా వున్నది. కావున ఆరోజు **ఉదయం 10:30 గం॥లకు** మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా కానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల సదరు పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

పొట్లూరు శ్రీనివాసులు, B.Sc., B.L.,
పిటిషనర్లు / అప్పీలెంట్స్ / వాదులు తరపు అడ్వకేట్, కావలి.

In the Court of the 1st Addl. District Judge : Nellore
I.A.No. 61/2022
A.S.No. 42/2021

1. **Moduga Ramakrishna**
2. **Moduga Prabhakar Rao**
- Petitioners / Appellants / Plaintiffs
Vs
1. **Moduga Swarajya Lakshmi** and 6 others
- Respondents / Respondents / Defendants

To,
R1. **Moduga Swarajya Lakshmi,** W/o **Visweswara Rao,**
R2. **Moduga Karuna,** S/o **Visweswara Rao,**
R3. **Moduga Vinay,** S/o **Visweswara Rao,**
Respondents 1 to 3 are resident of Plot No.202, Sai Bhargavi Apartments, Near R& B. Guest House, Kavali Town, SPSR Nellore District.
R5. **Moduga Prabhavathi,** W/o Late **Gangadhar Rao,** Resident of House No. 10-30-7/5, Thufan Nagar, Beside Budamagunta Railway centre, Kavali Town, SPSR Nellore District.
R7. **Moduga Durga Prasad,** S/o Late **Gangadhar Rao,** Resident of House No. 10-30-7/5, Thufan Nagar, Beside Budamagunta Railway centre, Kavali Town, SPSR Nellore District.

నోటీసు

పై నెంబరు కేసులో పిటిషనర్లు / అప్పీలెంట్స్ / వాదులు మీ మీద పై వారి కోర్టులో టెంపరరీ ఇంజంక్షన్ కోరుతూ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్ మీ నోటీసు నిమిత్తం **తే.5-12-2023** దికి వాయిదా వున్నది. కావున ఆరోజు **ఉదయం 10:30 గం॥లకు** మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా కానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల సదరు పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

పొట్లూరు శ్రీనివాసులు, B.Sc., B.L.,
పిటిషనర్లు / అప్పీలెంట్స్ / వాదులు తరపు అడ్వకేట్, కావలి.

In the Court of the 1st Addl. District Judge : Nellore
A.S.No. 42/2021

1. **Moduga Ramakrishna**
2. **Moduga Prabhakar Rao** - Appellants
Vs
1. **Moduga Swarajya Lakshmi** and 6 others - Respondents

To,
R1. **Moduga Swarajya Lakshmi,** W/o **Visweswara Rao,**
R2. **Moduga Karuna,** S/o **Visweswara Rao,**
R3. **Moduga Vinay,** S/o **Visweswara Rao,**
Respondents 1 to 3 are resident of Plot No.202, Sai Bhargavi Apartments, Near R& B. Guest House, Kavali Town, SPSR Nellore District.
R5. **Moduga Prabhavathi,** W/o Late **Gangadhar Rao,** Resident of House No. 10-30-7/5, Thufan Nagar, Beside Budamagunta Railway centre, Kavali Town, SPSR Nellore District.
R7. **Moduga Durga Prasad,** S/o Late **Gangadhar Rao,** Resident of House No. 10-30-7/5, Thufan Nagar, Beside Budamagunta Railway centre, Kavali Town, SPSR Nellore District.

నోటీసు

పై నెంబరు కేసులో అప్పీలెంట్స్ మీ మీద పై వారి కోర్టులో అప్పీలు దాఖలు చేసియున్నారు. సదరు అప్పీలులో మీ నోటీసు నిమిత్తం **తే.5-12-2023** దికి వాయిదా వున్నది. కావున ఆరోజు **ఉదయం 10:30 గం॥లకు** మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా కానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల సదరు అప్పీలు మీ పరోక్షమున తీర్మానించబడును.

పొట్లూరు శ్రీనివాసులు, B.Sc., B.L.,
అప్పీలెంట్స్ తరపు అడ్వకేట్, కావలి.

బూదవాడలో గ్రామోత్సవం

ప్రజాశక్తి-మర్రిపాడు: కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం సాయంత్రం బూదవాడలో గ్రామంలోని రామాలయం నుంచి వినాయకుని దేవాలయం వరకు అయ్యప్ప స్వామి గ్రామో త్స వాన్ని గురుస్వామి బసినేని సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. గ్రామంలో మొదటి సారిగా అయ్యప్ప స్వామి, సుబ్రహ్మణ్యం స్వామి, గణపతి స్వామి పంచలోహ విగ్రహా లను ప్రాణ ప్రతిష్ట గావించారు. కార్యక్ర మంలో మండల వ్యాప్తంగా అయ్యప్ప దీక్షలో ఉన్న భక్తులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సిద్దల కోనలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని చాబోలు గ్రామంలో సిద్ధులకోన శివాలయంలో ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పండితులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆయనవెంట వైసిపినేత కృష్ణప్రసాద్ రెడ్డి, ఆత్మకూరు ఉదయగిరి నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా కార్తీక పూజలు

ప్రజాశక్తి-కోవూరు

కోవూరులోని గాంధీ పార్కు సెంటర్లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జునస్వామి దేవస్థానంలో కార్తీకమాసంలో వచ్చే కార్తీక పౌర్ణమి సోమవారం సందర్భంగా ప్రాతకాల మునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా 11 వేల నర్మద బాల లింగాలకు సుగంధ ద్రవ్యాలతో అభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలను భక్తిశ్రద్ధలతో వెలగించి పూజలు నిర్వ హించారు. కార్యక్ర మంలో ఆలయ చైర్మన్ బి.సురేష్, ధర్మకర్తల మండలి సభ్యులు మోహన్, హనుమారెడ్డి, రుత్వికులు శేఖర్ స్వామి. సుబ్బయ్య స్వామి, మురళీ స్వామి, వంశీ స్వామి, సుబ్బరావు స్వామి, తది తరులున్నారు.

సిఎంను కలిసిన ఎంపిపి తాళ్లూరు

సిఎంను కలిసిన ఎంపిపి తాళ్లూరు

ప్రజాశక్తి-దగదర్తి

ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిపి తాళ్లూరు వెంకటకృష్ణప్రసాద్‌నాయుడు ఆయన సతీమణి జెడ్‌పిటిసి తాళ్లూరి స్వరూపరాణి సోమవారం తాడేపలిలోని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం స్థానిక సమస్యలపై సిఎంకు వివరించారు. దగదర్తిలోని దామవరంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం కోసం సుమారు 1372 ఎకరాలు ప్రతిపాదించి ఉన్నారని సిఎం దృష్టికి తీసుకెళ్లారు. దగదర్తి చుట్టూ పరిశ్రమలు నెలకొల్పి ఉన్నాయని దానికి తోడు విమానాశ్రయం ఏర్పాటు చేస్తే నెల్లూరు జిల్లా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

దుర్మార్గ పాలన పై పోరాడుదాం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

సమాజం మార్పు కోసం రాజకీయాల్లోకి వచ్చామని మిమ్మల్ని మీరు కాపాడుకుంటూ ఇతరులను కాపాడాలని నెల్లూరుపార్లమెంటు టిడిపి అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు.నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి లతో కలిసి ఆయన సోమవారం జిల్లా టిడిపి ఎస్‌సి నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు డిసెంబర్ 1 జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరుగు దళిత శంఖారావం కార్యక్రమం పై నేతలకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సూచనలు చేశారు.అనంతరం అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ సమాజంలో మార్పు కోసం ప్రతి ఒక్కరూ రాజకీయాల్లోకి వచ్చామన్నారు.మిమ్మల్ని మీరు కాపాడుకుంటూ సమాజాన్ని కాపాడాలన్నారు.వ్యాపారాలు ఉద్యోగాలు పక్కనపెట్టి రాజకీయాల్లో కష్టపడుతున్నామని మనం చేసే కష్టం సమాజానికి

మాట్లాడుతున్న నెల్లూరుపార్లమెంటు టిడిపి అధ్యక్షుడు అబ్దుల్ అజీజ

దక్కుతుందన్నారు. మనం చేసే రాజకీయాలు మన సమాజానికి పనికి రానప్పుడు రాజకీయాల్లో కొనసాగటం వ్యర్థమన్నారు. చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి అన్యాయం చేసి, ప్రజలకు న్యాయం చేసినట్లు అబద్ధపు ప్రచారాలు చేస్తుందన్నారు.వైసిపి అనైతిక చర్యలను మనం ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాక్షస ప్రభుత్వం పై పోరాడి టిడిపిని అధికారంలోకి తీసుకురాటానికి ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య, నెల్లూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాద్, నెల్లూరు పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, టిడిపి జిల్లా కార్యదర్శి కనపర్తి గంగాధర్, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధి శైలేంద్ర బాబు, మాతంగి కష్ణ, తదితరులు పాల్గొన్నారు

సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పావని

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: సర్పంచుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మండలంలోని విలుకానిపల్లి సర్పంచ్ గోపిరెడ్డి పావని ఎంపికయ్యారు. రాష్ట్ర కార్యదర్శిగా గోపిరెడ్డి పావనిని ఎంపిక చేయడం పట్ల టీడీపీ సర్పంచ్ (ఇస్కపాలెం) ఇంగిలాల వెంకట చైతన్య కుమార్ సోమవారం హర్షం వ్య క్తం చేశారు. తిరుపతిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ పం చాయతీ రాజ్ ఛాంబర్, ఏపీ సర్పంచ్‌ల సంఘం ఈ నిర్ణయం తీసుకున్నటు తెలి పారు. ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్ర ప్రసాద్ పావనికి నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదే శ్ సర్పంచుల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, కార్యదర్శి టికె శ్రీనివాసన్, ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్, ఉపాధ్యక్షులు చిట్టెటి కవిత, చాంబర్ నాయకు లు గోపిరెడ్డి, వెంకటేష్ యాదవ్, మునీష్, సర్పం చుల సంఘం ఛాంబర్ నాయకులు పాల్గొన్నారు.

ఆత్మీయ నీరాజనం పలికిన ప్రజలు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: ఈ ప్రభుత్వంతో నాలుగున్నరేళ్లుగా విసిగిపోయామంటూ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వద్ద ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన కరెంటు ఛార్జీలతో అల్లాడిపో తున్నామంటూ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వద్ద ప్రజలు వారి గోడును వెళ్లగక్కారు. ప్రజలు సాదరంగా ఆయనను స్వాగతిస్తున్నారు. ప్రతి ఒక్కరీ దగ్గరకు వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేసి, 2024 సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 29వ డివిజన్, ఆటో నగర్‌కు చెందిన పవన్, 200 కుటుంబాలు సోమవారం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికీ పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఈ కష్టకాలంలో అండగా నిలుస్తున్న ప్రతి కార్యకర్త, నాయకుడి ఋణం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే తీర్చుకుంటామన్నారు.ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ప్రజలు కసిగా ఎదురు చూస్తున్నారని. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

టిడిపిలో చేరిన వారికి కండువాలు కప్పిన దృశ్యం

కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి కనపర్తి గంగాధర్, టీడీపీ నాయకులు అస్లాం, లక్ష్మి రెడ్డి, మమతా రెడ్డి, జిలాని, దేవి, జహీర్, ఖాదర్ బాషా, బాషా, అబ్దుల్ ఖాదర్, జరీఫ్, శివ, శశి, శ్రీనివాసులు, విజయమ్మ, కళమ్మ, సుధా, ఆదిలక్ష్మి, హేమలత, బి. మల్లి, కత్తి హరి, వెంకీ, సిద్దు, మల్లి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి ప్రణాళికను ముందుకు తీసుకెళ్తాం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

జనసేన, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ప్రణాళికను ముందుకు తీసుకెళ్తామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి జనసేన జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని ఎమ్మెల్యే కోటంరెడ్డి కార్యాలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆయన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి లను .. జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి, నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, రాష్ట్ర నాయకులు సుందరరామిరెడ్డి, తదితరులు కలిశారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్‌లో చేపట్టాల్సిన భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. పలు రాజకీయ అంశాలపై వారి మధ్య చర్చ జరిగింది. పూర్వం , ప్రస్తుతం నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల రాజకీయ అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు.కార్యక్రమంలో జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

నాణ్యమైన పరిష్కారాలు అందించాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కార మార్గం చూపించి, ప్రజలకు అందుబాటులో ఉండాలని కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు.నగర పాలక సంస్థ కార్యాలయంలోని డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రజలనుంచి వచ్చిన 41 అర్జీలను ఆయన స్వీకరించారు. అందుకున్న సమస్యలకు నిర్దిష్ట గడువులోపు నాణ్యమైన పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అనంతరం అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా నూతన రోడ్ల నిర్మాణం, మంచినీటి సరఫరా, పార్కుల నిర్వహణ పనులను ప్రణాళికాబద్ధంగా అమలు

మాట్లాడుతున్న కమిషనర్

చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచిం చారు.

వర్షాకా లపు సమస్యలపై ప్రత్యేక దష్టి సారించి, నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనుల్లో పారిశుద్ధ్య నిర్వహణ పనులు సక్రమంగా జరిగేలా అధికారులు పర్యవేక్షించా లన్నారు.వర్షాలకు అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలలో, రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పారుదల కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి నీటి ప్రవాహానికి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అదేవిధంగా టిడ్కో గహాలకు సంభందించి వస్తున్న అభ్యర్ధనలను విచారించి అర్హులందరికీ గహాలు కేటాయించాలన్నారు.స్పందన వేదికలో అందించే ఫిర్యాదుల సంఖ్యను తగ్గించేందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. అన్ని విభాగాల ఉన్నతాది కారులు తమ విభాగాల పనితీరును మెరుగుపరి చేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. విభాగాల ఉన్నతాధికారులు వారంలో తమకు కేటాయించిన 4 సచివాలయాలను తప్పనిసరిగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించాలని, నోటీసు బోర్డుల ద్వారా సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు అందేలా పర్యవేక్షించాలన్నారు.స్పందన కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ్, నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.